

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 15, డిసెంబర్ 2023
పేజీలు: 04

# గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

# అట్టహాసంగా జోనల్ గేమ్స్

- జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇన్చార్జి సమక్షంలో కార్యక్రమం
- మూడోసారి జోనల్ లెవెల్ నిర్వహిస్తున్న జిల్లా గిరిజన సంక్షేమ శాఖ
- పటిష్ట భద్రత నడుమ వసతి

ఉమ్మడి మహబూబ్నగర్ (నేటి ఫోకస్న్యూస్) -ప్రతినిధి ఆర్.భరత్ డిసెంబర్ 14:

**ఉమ్మడి మహబూబ్ నగర్,** నల్గొండ జిల్లాల గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల నడుమ విద్యార్థినీ, విద్యార్థుల అండర్ 14, అండర్ 17 జోనల్ స్థాయి క్రీడా పోటీలను అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడల పోటీలకు ముఖ్యఅథితిగా హాజరైన నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ నరసింహా గౌడ్ లు కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా మిగతా 2లో..





### అసెంబ్లీ స్పీకర్కు శుభాకాంక్షలు తెలిపిన

## పాలకుర్తి ఎమ్మెల్యే

# యశస్విని రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 14:

**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ** స్పీకర్గా గడ్డం ప్రసాద్ కుమార్ను ప్రకటించిన ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ.స్పీకర్గా ఎన్నికైనందుకు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రసాద్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.స్పీకర్ కుర్చీలో కూర్చొబెట్టిన సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అందులో భాగంగానే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన.. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి.

### కొండారెడ్డిపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో

# డీఈఓ తనిఖీ

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్) -చారకొండ వెంకటేష్ డిసెంబర్ 14:

**అచ్చంపేట నియోజకవర్గ** వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు లు గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు జరిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం ముఖ్యమంత్రి చదువుకున్న ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి విద్యా ప్రమాణాలను వసతులను కొనసాగుతున్న నిర్మాణ పనులను డిఈవో గోవింద రాజులు పరిశీలించారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలు ఈసారి మెరుగ్గా రావాలని ఆయా పాఠశాలల సబ్జెక్టు ఉపాధ్యాయులకు సూచించారు. కొండా రెడ్డిపల్లి గ్రామంలోని రెండు పాఠశాలల్లో జరుగుతున్న మన ఊరు మన బడి పనులను ఆయన పరిశీలించారు. మన ఊరు మనబడి ద్వారా ప్రాథమిక పాఠశాలలో 16 లక్షల 41 వేల 985 రూపాయలతో కొనసాగుతున్న పనులను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 61 లక్షల 10వేల 910 రూపాయలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, డిజిటల్ తరగతి మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్

శుక్రవారం 15, డిసెంబర్ 2023

# గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అటహాసంగా జోనల్ గేమ్స్












(మొదటి పేజీ తరువాయి..)

ప్రతాకావిష్కరణ జ్యోతి, ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.

**పోటీల్లో పాల్గొంటున్న ఆయా జిల్లాలు..**

అంతకు ముందు నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల నుంచి వచ్చిన 1657 మంది గురుకుల క్రీడాకారులు అధికారులకు, మార్చ్‌ఫాస్ట్ చేసి అధికారులతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి, పోటీలకు ప్రారంభానికి ముందు విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. క్రీడల్లో గెలుపోట ములు సహజమని, క్రీడా స్ఫూర్తి ముఖ్యమన్నారు. క్రీడాస్ఫూర్తితో మనసుపెట్టి ఆడిన వారే భవిష్యత్‌లో ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ.. అచ్చంపేట మూడోసారి జోనల్ క్రీడలకు ఆతిథ్యమిస్తుందని అందుకు కృషి చేస్తున్న అధికారులకు, ప్రజా ప్రతినిధులను ఆయన అభినందించారు. విద్యార్థులను పోటీ ప్రపంచంలో పోటీపడేలా ఉపాధ్యాయులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. 7 జిల్లాల నుంచి వచ్చిన బాల బాలికలు ఆత్మవిశ్వాసంతో ఆడి విజయం సాధించాలన్నారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తను కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినేనని క్రీడల ప్రాముఖ్యత ఎలా ఉంటుందో తనకు తెలుసునని ఈ సందర్భంగా చెప్పారు. విద్యార్థుల్లోని గ్రామీణ విద్యార్థుల్లో దాగిన ప్రతిభను బయటకు తీసేందుకు జోనల్ స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రింగ్ బాల్, అథ్లెటిక్, ఇండోర్, బాస్కెట్‌బాల్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రతి విద్యార్థి జోనల్ రాష్ట్ర జాతీయస్థాయిలో రాయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, అచ్చంపేట ఆర్డీవో గోపిరామ్, నాగర్ కర్నూల్ డి టి డబ్ల్యూ కమలాకర్ రెడ్డి, నల్లగొండ డి టి డబ్ల్యూ రాజ్ కుమార్, సూర్యాపేట డి టి డబ్ల్యూ శంకర్, ఏ టి డబ్ల్యూ లక్ష్మారెడ్డి, బాలకృష్ణ, అచ్చంపేట ఎంఈఓ రామారావు, అచ్చంపేట సీఐ అనుదీప్, ఏ సిఎం ఓ తిరుపతయ్య, జిల్లా స్పోర్ట్స్ అధికారి శంకర్, డిప్యూటీ ఈవో శంకర్, ఆయా జిల్లాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏ టి డబ్ల్యూ లు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అదేవిధంగా జోనల్ సాయి కి ఎంపికైన బాల బాలికల క్రీడాకారులకు వేరువేరుగా వసతులు ఏర్పాటు చేసి నాగర్ కర్నూలు జిల్లా లో ఉన్నటువంటి ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ ద్వారా వారికి భోజనాలు ఏర్పాటు చేస్తూ ఎలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా వారి వెంబడి వచ్చిన సహాయకులతో మరియు జిల్లా సిబ్బంది సహాయంతో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు అదేవిధంగా వారికి మూడు పూటల భోజన వసతిని కూడా ఏర్పాటు చేశారు.

# డ్రైనేజీలో పసికందు మృతదేహం



**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 14:**

తల్లి పొత్తిళ్లలో నిద్రించాల్సిన ఆ పసికందు మురుగు కాలువ పాలైంది. ఏ తల్లికి భారమైందో కళ్లు కూడా పూర్తిగా తెరవకుండానే అందరికీ దూరమైంది. డ్రైనేజీలో శిశువు మృతదేహం లభ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే..తొర్రూర్ పట్టణంలోని పెద్ద చెరువు సమీపంలో ఒక గుర్తు తెలియని ఒక రోజు వయసుగల మగ శిశువు చనిపోయి డ్రైనేజీలో పడి ఉందనే సమాచారంపై వెళ్లి ఐసిడిఎస్ మున్సిపాలిటీ సిబ్బంది తో కలిసి పరిశీలించి అట్టి మృతదేహము సుమారు ఏడు నెలల నుండి తొమ్మిది నెలలు గర్భంలో ఉండి పుట్టుకతోటే చనిపోయినట్లుగా బొడ్డు పేగు తో సహా మాయ కలిగి ఉన్నాడు కేసు నమోదు చేసి అట్టి మృతదేహమును పోస్టుమార్టం పంపి తగు దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ రాంజీ నాయక్ తెలిపినారు.



# కొండారెడ్డిపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో డీఈఓ తనిఖీ

(మొదటి పేజీ తరువాయి..)

గదులు, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్, మూత్రశాలలు, మేజర్, మైనర్ రిపేర్ పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వెంటనే పూర్తి చేయాలని సూచించారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం సియం చదువుకున్న పాఠశాలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు, ప్రాథమిక పాఠశాలకు ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలని గ్రామ ఉప సర్పంచ్, యువకులు డీఈఓ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులకు డీఈవో సూచించారు. ఈ కార్యక్రమంలో వంగూరు మండల విద్యాధికారి శంకర్ నాయక్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఎస్ పి సి ప్రసాద్ గౌడ్, వెంకటేశ్వర్ల శెట్టి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గ్రామ ఉపసర్పంచ్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.







# ఎమ్మెల్యే సొంత నిధులతో నిరంజన్ షావలి దర్గా అభివృద్ధి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారగొండ వెంకటేష్ డిసెంబర్ 14:**



అచ్చంపేట మండల పరిధిలో రంగాపూర్ దర్గా తండలో అజ్రత్ నిరంజన్ షావలి దర్గా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో శరవేగంగా పనులు ప్రారంభిస్తున్నారు. గత పది రోజుల క్రితం



అచ్చంపేట నియోజకవర్గంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అత్యధిక మెజార్టీతో గెలిచి నిలిచిన ఎమ్మెల్యే వంశీకృష్ణ నిరంజన్ దర్గా ఉత్సవాలు సొంత నిధులతో ప్రారంభించేందుకు ఆదేశించారు. జనవరి 17 నుండి రంగాపూర్ దర్గా ఉత్సవాలు 20 రోజులపాటు కన్నుల పండుగ కొనసాగుతుండడం వల్ల తక్షణ పనులు ప్రారంభించాలన్నారు.

# మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలి

మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 14:

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించాలని మిర్యాలగూడ జిల్లా సాదన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు మాలోత్ దశరత్ నాయక్, మోహన్ రావు, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ ,చేగొండి మురళీ యాదవ్ లు కోరారు. గురువారం మిర్యాలగూడలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో స్థానిక ప్రజల అభిప్రాయం మేరకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తక్షణం జిల్లా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రస్తుత శాసనసభ సమావేశంలోనే ప్రకటించాలని కోరారు. నూతన శాసనసభ్యులుగా ఎన్నికైన బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల అభిష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని, జిల్లా ఏర్పాటు హామీని నిలబెట్టుకోవాలని సూచించారు. జిల్లా ఏర్పాటుకు అవసరమైన అన్ని అర్హతలు అవకాశాలు ఉన్నాయని, ఆర్థిక వనరులు ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రైల్వేలు జాతీయ రహదారులు భారీ మొత్తంలో రైస్ మిల్లులు సిమెంట్ పరిశ్రమలు ఉండి జిల్లా



ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయని గుర్తు చేశారు. ఈ విషయమై ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లమాద ఉత్త కుమార్ రెడ్డిలు జిల్లా ఏర్పాటులో చొరచూపాలని సూచించారు. లేనిపక్షంలో త్వరలో విస్తృతంగా అన్ని వర్గాలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. కార్యక్రమంలో దాస రాజు జయరాజు,బంటు కవిత జోసెఫ్, , జ్వాల వెంకటేశ్వర్లు, మల్లికంటి వెంకటయ్య దుర్గా ప్రసాద్, ,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే పాసుల సంగతేంటి?

## రైల్వే మంత్రి సమాధానంపై ఎంపీ నామ నాగేశ్వరరావు అసంతృప్తి

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్) -డిసెంబర్ 14

దేశ వ్యాప్తంగా వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు సంబంధించి నిలుపుదల చేసిన రైల్వే పాసులను సత్వరమే పునరుద్ధరించి, తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలను తెలియజేయాలని నామ కోరారు. ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేసే జర్నలిస్టులకు రాయితీపై రైల్వే పాస్ సౌకర్యం ఇప్పుడు అమలు చేయబడుతుందో లేదో




తెలపాలని కోరారు. ఒకవేళ రాయితీపై జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇవ్వకుంటే అందుకు గల కారణాలను చెప్పాలని నామ కేంద్రాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా తక్కువ ఆదాయ పేద వారి కోసం నెలవారీ ఇజ్జత్ సీజన్ టిక్కెట్లు, పాస్‌ల పథకం అమలులో ఉందా? లేదా? అని కూడా నామ అడగడంతో కేంద్ర రైల్వే , సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించి సమాధానం ఇచ్చారు. భారతీయ రైల్వే ఎల్లప్పుడూ సమాజంలోని అన్ని వర్గాల వారికి సరైన సేవలందించడమే కాకుండా వారికి 2019 - 2020లో వివిధ పథకాల కింద రూ. 59,837 కోట్ల సబ్సిడీని అందించిందన్నారు. రైల్వేలో ప్రయాణించే ప్రతి వ్యక్తికి సగటున 53 శాతం రాయితీ ఇస్తున్నామని చెప్పారు. వివిధ కేటగిరీలకు చెందిన దివ్యాంగులు, రోగులు, విద్యార్థులకు రాయితీలిస్తున్నట్లు పేర్కొన్న కేంద్ర మంత్రి జర్నలిస్టుల రాయితీ రైల్వే పాసుల గురించి మాట్లాడకపోవడం పట్ల నామ నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు అభినందనలు

ఖమ్మం, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 14:

తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా దళిత వర్గానికి సంబంధించిన గడ్డం ప్రసాద్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం పట్ల బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ హర్షం ప్రకటించారు. రెండుసార్లు శాసన సభ్యుడిగా మంత్రిగా పలు సేవలందించి మూడోసారి శాసనసభకు ఎన్నికైన గడ్డం ప్రసాద్ స్పీకర్ గా శాసనసభలో అనేక ప్రజా సమస్యలపై సమగ్ర చర్చ జరిగేలా ప్రజా సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తారని లింగాల రవికుమార్ ఆకాంక్షించారు ఈ సందర్భంగా స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ ఎంపిక కు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ప్రతిపక్ష పార్టీలకు లింగాల రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.





# కొనసాగుతున్న బడిబయట పిల్లల గుర్తింపు సర్వే

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 14:

విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బడి బయట పిల్లల గుర్తింపు సర్వే మండల వ్యాప్తంగా కొనసాగుతోంది. గురువారం మండలంలోని నాంచారి మదూరు, గుడిబండ తండా,సోమారం తదితర గ్రామాల్లో బడిబయట పిల్లల గుర్తింపు సర్వే నిర్వహించారు. సీఆర్పీ వీణ మాట్లాడుతూ.. గ్రామాల్లో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించే ప్రక్రియను చేపడుతున్నామని, సర్వేలో బడి బయట ఉన్న 6 నుంచి 14 ఏండ్ల వరకు 15 నుంచి 19 ఏండ్ల వరకు పిల్లలను గుర్తించి విద్యాశాఖ అధ్వర్యంలో రూపొందించిన ప్రబంధ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయనున్నామన్నారు. బడి బయట పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని పేర్కొన్నారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించడమే లక్ష్యమని, 2024 జనవరి 10 వరకు సర్వే కొనసాగుతుందన్నారు. ఈ సర్వేలో సీఆర్పీలు కల్పన, రాధిక,భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.



# నవ వధూవరులను ఆశీర్వదించిన యంపీపీ

మాడుగులపల్లి (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 14:

మండలంలోని కుక్కడం గ్రామానికి చెందిన వల్లపుదాసు ఏమేలియా (కీర్తి శేషులు మోషె) దంపతుల కనిష్ట పుత్రుడు వివాహ మహోత్సవానికి మండల ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు హాజరై నూతన వధూవరులను శీర్వదించారు.



# ఎమ్మెల్సీగా రెండేళ్లు పూర్తి చేసుకున్న తాతా మధుసూదన్..

ఖమ్మం, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 14:

ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యుడిగా గెలుపొంది దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపిస్తూ.. ప్రజాప్రతినిధుల ఆత్మగౌరానికి ప్రతినిధిగా మెలుగుతూ రెండు సంవత్సరాలు దిగ్విజ యంగా పూర్తి చేసుకొని నేటితో 3వ సంవత్సరంలో అడుగుపెట్టిన శుభ సందర్భంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌కి జిల్లాలోని పలు వురు ప్రముఖులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.